# ప్రజాభూమి

జనరల్

శుక్రవారం, ఏప్రిల్ 17, 2026




## జగన్ బ్రతుకే ఒక అరాచకం..

# మత్స్యకారుల ద్రోహి జగన్ రెడ్డి

**జువ్వలదిన్నె హార్బర్‌ను అడ్డుకున్న చరిత్ర నీది కాదా?**

**సాగర్ డిఫెన్స్‌పై అసత్య ప్రచారాలు ఆపాలి: మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం**



అమరావతి/మంగళగిరి, (ప్రజాభూమి ప్రతినిధి): గత ఐదేళ్ల పాలనలో మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసి, రాష్ట్రాన్ని అరాచకానికి నిలయంగా మార్చిన జగన్ మోహన్ రెడ్డికి మత్స్యకారుల సంక్షేమం గురించి మాట్లాడే అర్హత లేదని రాష్ట్ర గను లు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. గురువారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన జగన్ వైఖరిపై నిప్పులు చెరిగారు.హార్బర్ పనులను అడ్డుకున్నది జగనేజువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో జగన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు.నిధుల నిలిపివేత: జగన్ అధికా రంలో ఉన్నప్పుడు బిల్లులు ఇవ్వకుండా, నిధులు విడుదల చేయకుండా హార్బర్ పనులను కావా లనే అడ్డుకున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు వేగవంతం చేసి, 901 మీటర్ల జెట్టీ, ఫిష్ ల్యాండింగ్ సెంటర్, కోల్డ్ స్టోరేజీలతో అత్యాధునిక హార్బర్‌ను పూర్తి చేస్తున్నామని తెలిపారు. దేశ రక్షణపై అవగాహన లేదా?సాగర్ డిఫెన్స్ సంస్థకు భూ కేటాయింపులపై జగన్ చేస్తున్న వ్యాఖ్యలను మంత్రి తప్పుబట్టారు."దేశ రక్షణ కోసం పరిశోధనలు చేసే సాగర్ డిఫెన్స్ వంటి సంస్థలను తరిమేస్తాననడం జగన్ దుర్మార్గపు ఆలోచనకు నిదర్శనం. మొత్తం హార్బర్‌ను ఇచ్చేస్తున్నారని అబద్ధాలు చెబుతున్నారు. నిజానికి కేవలం 170 మీటర్ల ప్రాంతాన్ని మాత్రమే కేటాయించాం. దేశం కంటే జగన్‌కు 'గొడ్డలి రాజకీయం' పైనే మక్కువ ఎక్కువ." అని మంత్రి ఎద్దేవా చేశారు.మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వంమత్స్యకారుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలను మంత్రి ఈ సందర్భంగా వివరించారు:జీవో 217 రద్దు: మత్స్యకారుల పొట్టకొట్టే జీవోను రద్దు చేసి వారికి పూర్వ వైభవం తెచ్చాం.వేట నిషేధ సాయం గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయడంతో పాటు, సాయాన్ని రూ. 20 వేలకు పెంచాం. సముద్ర సరిహద్దుల్లో 650 హార్స్ పవర్ ఇంజిన్ల స్పీడ్ బోట్లతో గస్తీ పెంచి ఇతర రాష్ట్రాల బోట్ల దోపిడీని అరికట్టాం.పెట్టుబడులను తరిమేసిన చరిత్ర నీదికియా మోటార్స్, అమరరాజా, లూలు గ్రూప్ వంటి సంస్థలను బెదిరించి పొరుగు రాష్ట్రాలకు తరిమేసిన ఘనత జగన్‌దేనని మంత్రి విమర్శించారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీకి వస్తుంటే జగన్ తట్టుకోలేకపోతున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడం, ప్రజలను రెచ్చగొట్టడమే జగన్ నైజమని, 11 సీట్లకు పరిమితమైనా ఆయనకు బుద్ధి రాలేదని మంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అవనిగడ్డలో ప్రొటోకాల్ రగడ..

## స్థానిక ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ పై తీవ్ర స్థాయిలో మండిపడిన వైసీపీ నేతలు

అవనిగడ్డ ప్రజా భూమి ప్రతినిధి



దళితులను కించపరచడం, ప్రజా ప్రతినిధులను అవమానించడం స్థానిక ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ కి అలవాటే:- వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నలుకుర్తి.అవనిగడ్డ మండలం, అవనిగడ్డ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్ గారు మాట్లాడుతూ నిన్న అవనిగడ్డలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న క్యాంటీన్ వద్ద శిలాఫలకం పై స్థానిక ప్రజా ప్రతినిధి ఫోటో లేకపోవడం ఆ విషయం గురించి నిన్న జరిగిన రగడ ప్రజా ప్రతినిధులకు స్థానిక ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ఎంత గౌరవం ఇస్తున్నారో అవనిగడ్డ నియోజకవర్గం మాత్రమే కాదు రాష్ట్ర ప్రజలు అందరికీ తెలుసు, కాబట్టి ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు గమనించేలా స్థానిక ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ను ఒక మాట అడుగుతున్నాను, గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సీతాయలంకలో ఎవరో ఒక అభిమాని, తాను సొంతంగా వేసుకున్న ప్లెక్సిలో అప్పటి దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు గారి, ఫోటో ప్రొటోకాల్ లేదని అప్పటి స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు గారు దళితులను అవమానిస్తున్నారు అంటూ ప్రత్యక్షంగా మీరే మీడియా పత్రికా సమావేశం పెట్టీ హడావిడి చేశారు, ఎవరు అభిమాని వేయించుకున్న ప్లెక్సికే అంతా హడావిడి చేసిన మీరు నిన్న కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ ఫోటో శిలాఫలకంపై లేకపోవడం మీరు దళితులను కించపరిచినట్టు కాదా, ఎదుటివారు చేస్తే తప్పు మీరు చేస్తే ఒప్పా మీరు ఇప్పటికైనా శుద్ధపూస మాటలు ఆపి, అసలు మీరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ప్రజలచేత ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులు జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీలను ఏరోజైనా గౌరవించరా, ఒక్క ప్రొటోకాల్ విషయమే కాదు అసలు అవనిగడ్డ నియోజకవర్గం ఏర్పడిన దగ్గర నుంచి ఈ నియోజకవర్గంలో మీ తండ్రి మండలి వెంకట కృష్ణారావు గారు, మీరు ఎక్కువ కాలం శాసనసభ్యులు పని చేశారు.

అప్పటి నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గం ఏమైనా అభివృద్ధి చెందిందా రాష్ట్రంలో జిల్లాలో ఈ అవనిగడ్డ నియోజకవర్గం చివర ఎలా ఉందో అభివృద్ధిలో కూడా అలానే ఉంది, మీరు ఎన్నిక చేసిన వారికే ప్రొటోకాల్ దిక్కు లేదు అసలు మీకు ప్రజలు అంటే గౌరవం విలువ ఉన్నాయా, గతంలో సింహాద్రి రమేష్ బాబు గారి, తనయుడు ఒక విద్యాసంస్థకి చైర్మన్ గా ఉంటూ ఆ హోదాలో ఆ స్కూల్లో జరిగిన ఒక కార్యక్రమానికి హాజరైతే దానిని కూడా మీరు రాజకీయంగా విమర్శించారు, మరి నీ తనయుడు షాడో ఎంఎల్ఏ గా నియో జ కవర్గంలో అన్ని కార్యక్రమాల్ని అధికారికంగా చేస్తుంటే దాని గురించి మాట్లాడారు, ఈ రోజు ఒక పత్రికలో చూసాము మీరు సారి చెప్పారు అని మీరు తప్పు చేస్తారు సారి చెప్తారు, ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం పని చేయమని అంతేగానిఇలా నియోజకవర్గంలో రగడలు గొడవ లు సృష్టిస్తూ నియోజకవర్గాన్ని కలుషితం చేయవద్దని అన్నారు. ఈ సమావేశంలో అవనిగడ్డ మండ లం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, అవనిగడ్డ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు చింతలపూడి బాల భాస్కరరావు(బాలు), రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం కార్యదర్శి గాజుల జయ గోపాల్(గోపి), అవనిగడ్డ మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజ్, వైఎస్ఆర్సీపీ బీసీ నాయకులు జంపాన మురళీ, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గరికపాటి వెంకట కృష్ణారావు, వైఎస్ఆర్సీపీ ఎస్సీ నాయకులు మునిపల్లి ఇజ్రాయిల్ వైఎస్ఆర్సీపీ నాయకులు పెనుమూడి చంద్రశేఖర్, అవనిగడ్డ సాంబయ్య మరియు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పేర్ని నాని ఒక 'డ్రామా ఆర్టిస్ట్'.. తబలా వాయించడంలో ఆయనకు ఆయనే సాటి




### బందరు పోర్టును గోగులేరుకు అమ్మేసిన ఘనుడు నాని: జనసేన నేత బండి రామకృష్ణ ధ్వజం

మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి): మాజీ మంత్రి పేర్ని నానిపై జనసేన పార్టీ మచిలీపట్నం ఇన్చార్జి డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మచిలీపట్నంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేర్ని నాని తీరును ఎండగట్టారు. రాజకీయాల్లో నానిలా నటించడం ఎవరి వల్ల కాదని, ఆయన ఒక గొప్ప 'నటుడు' అని ఎద్దేవా చేశారు.తబలా వాయిద్యంలో నాని మేటి: "రాజకీయాల్లో మాటలతో తబలా వాయించడంలో పేర్ని నానిని మించిన వారు లేరు. ప్రజలను మభ్యపెట్టడంలో ఆయన సిద్ధహస్తుడు" అని బండి రామకృష్ణ మచిలీపట్నం ప్రజల కలల ప్రాజెక్టు అయిన బందరు పోర్టును గోగులేరుకు అమ్మేసిన ఘనత పేర్ని నానిదేనని ఆయన ఆరోపించారు. స్థానిక ప్రయోజనాలను తాకట్టు పెట్టిన వ్యక్తి నాని అని మండిపడ్డారు.నటనలో ఆయనతో పోటీ పడలేం: "పేర్ని నాని చేసే విన్యాసాలు, ఆయన నటించే నటనను చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుంది. ఆయనలా నటించడం నా వల్ల, మా వల్ల కాదు" అని స్పష్టం చేశారు."ప్రజలను తప్పుదోవ పట్టించేలా పేర్ని నాని చేస్తున్న వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. బందరు అభివృద్ధిని అడ్డుకున్న చరిత్ర నానిది. పక్కా డ్రామాలతో రాజకీయాలు చేయడం మానుకోవాలి."— బండి రామకృష్ణ, డీసీఎంఎస్ చైర్మన్ఈ సమావేశంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, జనసేన టౌన్ పార్టీ అధ్యక్షులు గద్దం రాజు,కొట్టే వెంకట్రావు, సాయన శివయ్య, పార్టీ ఇన్చార్జిలు కార్యకర్తలు పాల్గొన్నారు. నాని అవాస్తవ ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.







## గ్యారంపల్లి కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల లో వార్షికోత్సవం

ప్రజభూమి,పీలేరు :

పీలేరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జి.కొత్త పల్లి నందు ఘనంగా పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధనోపాధ్యాయుడు బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన,విలువలతో కూడిన విద్య లబిస్తుందని పేర్కొన్నారు.వెనక బడిన విద్యార్థుల కోసం FLN కార్యక్రమం నిర్వహిస్తున్నామ ని తెలియజేసారు. ముఖ్యగా దేశభక్తి ని పెంపొందించుకోవాలనిఅన్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్యారంపల్లి MPTC సూర్య నారయణ మాట్లాడుతూ గతంలో ఈపాఠశాలలో 20మంది విద్యార్థులు మాత్రమే ఉండేవారని ఇప్పుడు ఆ పాఠశాలలో 49 ఉన్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం పిల్లల కు ఉచితం గా విద్యా సామాగ్రి అందిస్తున్నాని రాబోయే సంవత్సరానికి కూడ ఉచితం గా విద్యా సామగ్రిని అందిస్తాని చెప్పడం జరిగింది. బాగా చదివి మీ తల్లి తండ్రులు కు పాఠశాల కు మంచి పేరు తేవాలని ఈసందర్భంగా తెలిపారు. మరో అతిది రాధాకృష్ణ మాట్లాడుతూ 3 వ తరగతి నుండి హాస్టల్ సౌకర్యం ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు.ముఖ్య గా పిల్లల కు సెల్ ఫోన్లు ఇవ్వవద్దని తల్లి తండ్రులు ను కోరారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించరు.ఆటలలోగెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేసారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బేబి ప్రసన్న లక్ష్మి, వెంకటరమణ, ప్రభాకర్, తల్లి తండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దీక్ష ఎందుకు చేశావు...?

## ఏం సాధించావు అని దీక్ష విరమించావు



ప్రజాభూమి, సిద్దవటం: బీసీవై పార్టీ బోడె.రామచంద్ర యాదవ్ తలపెట్టిన బీసీ దీక్ష అర్థాంతరంగా విరమించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీవేంపల్లి మండల నాయ కులు గోసల ఆంజనేయులు గురువారం సిద్దవ టంలో మాట్లాడుతూ... అయ్యా బోడె రామచంద్ర యాదవ్, ఎందుకు దీక్ష ప్రారంభించావు, ఎందుకు దీక్ష విరమించావు. ఏంటి మీ అజెండా మా నాయకుడు పవన్ కళ్యాణ్ ని తిట్టడమా, తెలంగాణ లో ఉండేటువంటి అంబర్పేట శ్రీనివాస్ అనే వ్యక్తితో నోటికొచ్చినట్లు ఒక సాదాసీదా మనిషిని తిట్టినట్లు తిడతారా, మీ నోటికి ఏది వచ్చే అది అరె,ఒరే పవన్ కళ్యాణ్ అని ఏంటి..? మీ భాషతో సమాజాన్ని ఏం చేయాలనుకుంటున్నారు. మీ దీక్షతో సమాజానికి ఏం మెసేజ్ ఇవ్వాలనుకుంటున్నారు. తిట్టడమే మీ అజెండానా, ఒక రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నుకోబడిన పిఠాపురం ఎమ్మెల్యే మా జనసేనాని పవన్ కళ్యాణ్ ని మాట్లాడాల్సిన మాటలేనా, తిట్టడం ఏంటి అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అయ్యా అంబర్పేట శ్రీనివాస్ నోరు అదుపులో పెట్టుకో నువ్వు ఏం మాట్లాడుతున్నావో నీకే అర్థం కావడం లేదు. ఒక నాయకుని గురించి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు ఏం మాట్లాడుతున్నావో నీకైనా అర్థమవుతుందా, తస్మాత్ జాగ్రత్త ఇంకోసారి ఇలా మాట్లాడితే మా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, నీ ఇంటిని ముట్టడిస్తారని ఘాటుగా హెచ్చరించారు.

అసలు ఈ బోడే రామచంద్ర యాదవ్ బాహ్య ప్రపంచానికి తెలియడానికి కారణమే, మా నాయకుడు పవన్ కళ్యాణ్. 2019లో పుంగనూరు నుంచి ఎమ్మెల్యే సీటు ఇచ్చి బాహ్య ప్రపంచానికి తెలిసేలా చేశారు డిప్యూటీ సీఎం. పవన్ కళ్యాణ్. బీసీల కోసం దీక్ష తలపెట్టి బీసీల డిమాండ్ల కోసం నువ్వు దీక్ష చేశావు సరే బాగుంది. బీసీల కోసం అమరావతిలో 1000 ఎకరాల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశావు. సరే బాగుంది నీ దీక్ష నీ ఇష్టం, మధ్యలో సినిమా వాళ్లు, మా నాయకుడు పవన్ కళ్యాణ్ మీకేం చేశారని తిట్టారు. ఇది పద్ధతేనా, సంస్కారమా అని మీ వినయ విధేయతలకే వదిలేస్తున్నాం. అదే మిమ్మల్ని ఒరే రామచంద్ర, ఒరేయ్ శ్రీనివాస్ అంటే ఎట్లా ఉంటది. చెప్పండి కానీ మేము అలా అనలేదు.మా పార్టీ క్రమశిక్షణ, విలువలు, విశ్వసనీయత, వినయ,విధేయతలతో కూడుకున్న పార్టీ అందువల్లనే అయ్యా, అన్నా అని పిలుస్తున్నాం అని జనసేన పార్టీ నాయకులు గోసల ఆంజనేయులు ఘాటుగా హెచ్చరించారు.

## స్వర్ణ గ్రామం కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన పీలేరు ఆర్డిఓ

ప్రజాభూమి,పీలేరు:

పీలేరు మండలం, ముడుపులవేముల స్వర్ణ గ్రామం కార్యాలయాన్ని పీలేరు ఆర్డిఓ శ్రీనివాసులు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారి వెంకటేష్, గ్రామ సర్వేయర్ నరేంద్ర, డిజిటల్ అసిస్టెంట్ విజయ్, విలేజ్ పోలీస్ భార్గవి, వెటర్నరీ అసిస్టెంట్ మాత్రమే అందుబాటులో ఉండటంతో అందుబాటులో లేని వారి గురించి ఆర్డిఓ విచారించారు. అయితే కొందరు ఉద్యోగులు జన గణన కోసం వెళ్లారని తెలిసింది. సంతృప్తి చెందని ఆర్డిఓ అక్కడి డిజిటల్ అసిస్టెంట్ విజయ్ ని పలు రకాలుగా ప్రశ్నించడంతో అతని నుంచి సంతృప్తికరమైన సమాధానాలు రాకపోవడం గమనార్హం. ప్రతి గురువారం పీలేరు ఆర్.డి.ఓ కార్యాలయంలో అందుబాటులో ఉంటా... ఆర్డీవో రాయచోటి రెవెన్యూ డివిజన్ అధికారిగా పూర్తి బాధ్యతలు నిర్వహిస్తున్న తాను ప్రతి గురువారం పీలేరు ఆర్డీవో కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆర్డిఓ శ్రీనివాసులు తెలిపారు. ప్రజలు, రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం వినతులను సమర్పించుకోవాలని అన్నారు. అలాగే మండల పరిధిలో రెవెన్యూ అధికారులు ప్రజలు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పకపోయినా, వివరాలు ఇవ్వకపోయినా తనకు ఆ విషయం తన దృష్టికి వస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు తహశీల్దారు శివకుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మురుగయ్య విలేజ్ రెవెన్యూ అధికారి వెంకటేష్, డిజిటల్ అసిస్టెంట్ విజయ్, గ్రామ పోలీస్ భార్గవి, గ్రామ సర్వేయరు నరేంద్ర, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న విద్యాసంస్థలు





### ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ ఎస్ వి ఈ హెచ్ హైస్కూల్ వార్షికోత్సవంలో ఘనంగా సర్టిఫికేట్ల ప్రధానం పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచ్ నాని, కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ

మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి ): విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, జాతీయ టీడీపీ కోశాధికారి మరియు హిందూ కళాశాల అనుబంధ సంస్థల చైర్మన్ కొనకళ్ల నారాయణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎస్ వి ఈ హెచ్ హైస్కూల్ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ.. విద్యాసంస్థలు కేవలం చదువునే కాకుండా విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన స్వయంగా సర్టిఫికేట్లను ప్రదానం చేసి అభినందించారు.

ఈ కార్యక్రమం లో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యా రంగంలో కొనకళ్ల నారాయణ మార్గదర్శకత్వంలో హిందూ కళాశాల అనుబంధ సంస్థలు అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు.కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ పాఠశాల వార్షిక నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పెద్ద సంఖ్య లో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి.

## అవుట్ పాల్స్, అనాధీన భూముల సమస్య పరిష్కరించండి

అవనిగడ్డ / కోడూరు ప్రజా భూమి ప్రతినిధి

కోడూరు అవుట్ పాల్స్ స్లూయిజ్ సమస్యను పరిష్కరించాలని, అనాధీన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని రైతులు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని కోరారు.గురువారం జిల్లా కలెక్టర్ పాలకాయ తిప్ప పర్యటన ముగించుకొని తిరిగి వెళుతున్న క్రమంలో కోడూరు అవుట్ పాల్స్ వద్ద రైతులు జిల్లా కలెక్టర్ వారికి వినతి పత్రం అందించారు.స్వచ్ఛందంగా రైతులు చేపట్టిన అవుట్ పాల్స్ మరమ్మత్తు పనులను కలెక్టర్ కి చూపించారు.ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ అవుట్ పాల్స్ సమస్య పరిష్కరించేందుకు నిధులు మంజూరు కొరకు ప్రతిపాదనలు



పంపించామని, షరతులు గల పట్టా భూముల సమస్యకు త్వరలో విముక్తి కలుగుతుందని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు కంచర్లపల్లి సుధాకర్, ఉల్లి శేషగిరిరావు, మాలింపాటి రాంబాబు, ఉల్లి చిరంజీవి, ఇరిగేషన్ ఏఈ విజయ్ కుమార్, నీటి సంఘ అధ్యక్షులు ఇంజినేని శివాజీ పాల్గొన్నారు.

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

